# సందేశ తరంగిణి

## కొలంబో - అల్మోరా ఉపన్యాసాలు



స్వామి వివేకానంద

# విషయ సూచిక


**కొలంబో నగరం**

స్వాగతపత్రం.................................................. 1

శ్రీ స్వాములవారి ప్రత్యుత్తరం........................................ 3

ఫ్లోరల్ హాల్‌లో శ్రీవారు గావించిన ఉపన్యాసం.................... 3

**2. జాఫ్నా నగరం**

స్వాగతపత్రం.................................................. 21

'వేదాంతమతాన్ని' గూర్చి శ్రీవారి ఉపన్యాసం..................... 23

**3. పాంబన్ పట్టణం**

అభినందనపత్రం............................................... 50

శ్రీ స్వాములవారి ప్రత్యుత్తరం........................................ 51

**4. రామేశ్వరం**

'నిజమైన ఈశ్వరార్చన'ను గూర్చి ఇచ్చిన
ఉపన్యాసం..................................................... 56

**5. రామనాడు**

స్వాగతపత్రం.................................................. 60

శ్రీ స్వాములవారి ప్రత్యుత్తరం...................................... 62

**6. పరమకుడి**

అభినందనపత్రం............................................. 77

ప్రత్యుత్తరం.................................................... 78

**7. శివగంగ, మానామదుర పట్టణాలు**

స్వాగతపత్రం........................................ 88

ప్రత్యుత్తరం........................................ 90

**8. మధురాపురం**

స్వాగతపత్రం........................................ 96

ప్రత్యుత్తరం........................................ 97

**9. కుంభకోణం**

స్వాగతపత్రం........................................ 106

'వేదాంత ప్రచారాన్ని' గూర్చి శ్రీవారి ఉపన్యాసం................ 107

**10. మద్రాసు (చెన్నై)**

స్వాగతపత్రం........................................ 141

ఖేత్రీ మహారాజు పంపిన అభినందనపత్రం.................... 144

శ్రీ స్వాములవారి ప్రత్యుత్తరం............................ 145

నా ఉద్యమ ప్రణాళిక........................................ 151

హైందవ జీవితం – వేదాంతం.............................. 184

భారతీయ సిద్ధపురుషులు.................................. 215

మన ప్రస్తుత కర్తవ్యం........................................ 247

భారతదేశ భావిభాగ్యోదయం.............................. 272

దానం........................................................ 304

**11. కలకత్తా**

స్వాగతపత్రం........................................ 306

శ్రీ స్వాములవారి ప్రత్యుత్తరం........................ 310
సర్వతోముఖ వేదాంతం................................ 330

**12. ఆల్మోరా**

స్వాగతపత్రం, శ్రీవారి ప్రత్యుత్తరం...................... 372
వైదిక ధర్మ సిద్ధాంత సాధనలు........................ 379

**13. పంజాబ్**

భక్తి........................................................ 381

**14. లాహోర్**

హిందూమతంలోని సామాన్యసూత్రాలు.................. 395
భక్తి........................................................ 425
వేదాంతం.................................................. 436

**15. ఖేత్రీ నగరం**

వేదాంత మతం............................................ 499

**16. కలకత్తా**

ఇంగ్లండులో భారతీయాధ్యాత్మిక భావనా ప్రాబల్యం.......... 508
సన్యాసం – దాని లక్ష్యం, సాధన........................ 516

**17. ఢాకా**

నేనేమి నేర్చాను?........................................ 520
మనం పుట్టి పెరిగిన మతం................................ 526

ॐ

# సందేశ తరంగిణి

## ప్రాచ్యభూమిలో శ్రీ వివేకానందస్వాముల వారిచ్చిన మొట్టమొదటి ఉపన్యాసం

## కొలంబో నగరం

పాశ్చాత్యఖండాల్లో మతప్రచారం చేసి ఖ్యాతి గడించిన తర్వాత శ్రీ వివేకానందస్వాములవారు 1897వ సంవత్సరం, జనవరి 15వ తేదీ మధ్యాహ్నవేళ కొలంబో నగరం చేరారు. ఆ సందర్భంగా, ఆ నగర హిందువులు శ్రీవారికి ఘనమైన స్వాగతమిచ్చారు. ఆ సందర్భంలో ఈ క్రింది స్వాగతపత్రం శ్రీవారికర్పించారు.

**శ్రీమత్ వివేకానంద స్వాములవారికి -**

పూజ్య స్వామీజీ!

ఈ కొలంబో నగర హిందువులు బహిరంగసభలో చేసిన తీర్మానాన్ని అనుసరించి, మీకు హృదయపూర్వకంగా ఈ ద్వీపంలో స్వాగతమిస్తున్నాం. పాశ్చాత్యదేశాల్లో గొప్ప ప్రచారంచేసి, స్వదేశానికి తిరిగి వస్తున్న సమయంలో మీకు స్వాగతమివ్వడంలో మొదటి అవకాశం మాకు లభించడం గొప్ప గౌరవంగా భావిస్తున్నాం.

మీ పాశ్చాత్య పర్యాటనా కార్యం ఈశ్వరానుగ్రహంవల్ల ఎంతగా విజయవంత మయిందో మేము ఆనందంతో, కృతజ్ఞతతో కనిపెట్టి చూశాం. సమస్త మత సంప్రదాయాలకు సామరస్యాన్ని సమకూరుస్తూ, ప్రతి జీవికీ, వాని అవసరాలనుబట్టి ఆధ్యాత్మికాహారం పెడుతూ,

# వేదాంతమతం

## జాఫ్నానగరంలోని హిందువులు

## శ్రీ వివేకానంద స్వాములవారికి సమర్పించిన స్వాగతపత్రం

**శ్రీమత్ వివేకానంద స్వాములవారికి -**

పూజ్య స్వామీజీ!

హిందూమతాన్ని అవలంబించే జాఫ్నానివాసులమైన మేము, ఈ సింహళద్వీపంలో హిందుమతానికి ప్రధానస్థానమైన మా నగరానికి హృదయ పూర్వకంగా మిమ్మల్ని ఆహ్వానిస్తున్నాం. లంకలోని ఈ ప్రాంతంలో దర్శనమివ్వడానికై దయతో మా ఆహ్వానాన్ని అంగీకరించినందుకు మీ పట్ల మేమెంతో కృతజ్ఞులం.

రెండువేల సంవత్సరాలకు పూర్వం మా పూర్వీకులు దక్షిణ భారతదేశం నుండి ఇక్కడికి వచ్చి నివాసాలను ఏర్పరచుకొన్నారు. వారితో వారి మతంకూడ వచ్చింది. అప్పటి జాఫ్నా నగరపు తమిళ రాజులు ఆ మతాన్ని ఆదరించారు. వారి రాజ్యంపోయి పోర్చుగీసు, డచ్చి ప్రభుత్వాలు రాగానే, మా మతధర్మాచరణానికి అవరోధం కలిగింది. బహిరంగ పూజలు నిషేధించబడినాయి. మహాప్రఖ్యాతమైన రెండు మందిరాలతో పాటు, అనేక పవిత్ర దేవాలయాలు నేలమట్టం కావించబడ్డాయి. ఆ జాతులవారు, మా పూర్వులను క్రైస్తవమతంలోకి బలాత్కారంగా మార్చాలని ఎంత పట్టుపట్టినా, వారు చలించక హిందూమత సంప్రదాయాన్ని నిలబెట్టారు. అంతేకాదు,

# పాంబన్‌లో సమర్పించిన స్వాగత పత్రానికి ప్రత్యుత్తరంగా ఇచ్చిన ఉపన్యాసం

తర్వాత పాంబన్ పట్టణానికి శ్రీ వివేకానందస్వాములవారు చేరగానే, రామనాడు రాజాగారు శ్రీవారిని కలుసుకొని భక్తిపూర్వకంగా స్వాగతమిచ్చారు. సముద్రతీరంలో శ్రీవారు పడవ దిగిన చోటనే స్వాగత సత్కారాలకోసం ప్రత్యేకంగా నిర్మించబడి, చిత్రవిచిత్రంగా అలంకరించబడిన పందిరిలో పాంబన్ పట్టణవాసుల పక్షాన ఈ క్రింది అభినందనపత్రం వారికి సమర్పించబడింది.

***పరమ పూజ్యులైన యతివర్యా!***

చాలాగాఢమైన కృతజ్ఞతతోను, పరమ పూజ్యభావంతోను, శ్రీవారికి స్వాగతమర్పించ గల్గినందుకు మేము చాలా సంతోషిస్తున్నాం. ఎన్నో ఆహ్వానాల ఒత్తిడి ఉన్నా, ఒక్కసారి మాకు దర్శనమివ్వడానికి దయతో, సంతోషంగా మీరంగీకరించినందుకు మేమెంతో కృతజ్ఞులం. మీలోని మహనీయ సద్గుణానికి, ఔదార్యంతో మీరు నిర్వహించబూనుకొని, అసమానశక్తితో, పరిపూర్ణోత్సాహంతో, అచంచలదీక్షతో కొనసాగిస్తున్న మీ పవిత్రోద్యమానికి ఇవే మా శ్రద్ధాంజలులు.

పాశ్చాత్య సభ్యజాతుల మనస్సులలో మీరు నాటిన హిందూతత్త్వ బీజాలు మొలకెత్తడం చూస్తున్నాం. అవి పెరిగి, పూర్ణసత్ఫలితాలనిచ్చే సూచనలను, ఇప్పుడిప్పుడే కనుగొని, మహానందం పొందుతున్నాం. శ్రీవారు ఆర్యావర్తంలో సంచారం చేసేటప్పుడు, పాశ్చాత్య దేశాలలో కంటె, గొప్పగా

## శ్రీ రామేశ్వరాలయం దగ్గర శ్రీవారు 'నిజమైన ఈశ్వరార్చనము'ను గూర్చి ఇచ్చిన ఉపన్యాసం

తరువాత శ్రీ స్వాములవారు, శ్రీ రామేశ్వరాలయాన్ని సందర్శించారు. అక్కడ సమావేశమైన ప్రజలు, కొన్ని మాటలు చెప్పవలసిందిగా శ్రీ వివేకానందస్వాములవారిని ప్రార్థించారు. వారి వేడుకోలును మన్నించి శ్రీవారిలా ప్రసంగించారు:

మతమనేది ప్రేమలోను, భక్తిలోను ఉంటుందిగాని, బాహ్యార్చనలలో కాదు. అది హృదయంలోని నిర్మలం, నిష్కపటం అయిన ప్రేమలో ఉంటుంది. నరుడు శరీరంలో, మనస్సులో పరిశుద్ధుడైతే తప్ప దేవాలయానికి రావడంవల్ల, శివుని పూజించడం వల్ల ఫలితం కలుగదు. మనస్సులో, శరీరంలో పరిశుద్ధులైన వారి ప్రార్థనలకు శివుడు ప్రతిఫలమిస్తాడు. తాము అపవిత్రులుగా ఉండీ, ఇతరులకు ధర్మబోధ చేయజూడటం చివరికి వ్యర్థమవుతుంది. బాహ్యపూజ ఆంతరంగిక పూజకు సంకేతం. అంతరంగిక పూజ, చిత్తశుద్ధి, వాస్తవంగా కావలసినవి. అవి లేకపోతే బాహ్యపూజ నిరర్థకం. కాబట్టి మీరందరూ దీన్ని జ్ఞప్తిలో ఉంచుకోండి.

ఈ కలియుగంలో జనులు తాము ఏమిచేసినా సరే, ఒక పుణ్యక్షేత్రానికి పోయినమాత్రాన, తమ పాపాలన్నీ క్షమించబడతాయని నమ్మేంత అధోగతిలో పడిపోయారు. కల్మష హృదయంతో, దేవాలయంలో అడుగుపెట్టినవాడి పాపాలు ఇంకా పెరిగి మరింత పాపి అవుతాడు.

# రామనాడులో ఇచ్చిన స్వాగత పత్రానికి శ్రీ స్వాములవారి ప్రత్యుత్తరం

రామనాడులో రాజాగారు శ్రీ వివేకానందస్వాములవారికి ఈ క్రింది స్వాగతపత్రాన్ని సమర్పించారు.

పరమ పవిత్రమూర్తీ! శ్రీ పరమహంసా! యతిరాజా! దిగ్విజయ కోలాహల సర్వమత సంప్రతిపన్నా! పరమయోగీశ్వరా! శ్రీమత్ భగవాన్ శ్రీరామకృష్ణ పరమహంస కరకమల సంజాతా! రాజాధిరాజ సేవితా! శ్రీ వివేకానందస్వామీ! అవధారు.

సేతుబంధ రామేశ్వరం, రామనాధపురం, రామనాడు అని పేరు పొందిన ఈ చారిత్రక ప్రసిద్ధమైన ప్రాచీన సంస్థాన ప్రజలమైన మేము ఈ మన మాతృభూమికి హృదయపూర్వకంగా మిమ్మల్ని ఆహ్వానిస్తున్నాం. విదేశయాత్ర ముగించుకొని మీరీ భారతభూమిపై అడుగు పెట్టిన వెంటనే, తమ చరణకమలాలను మనసారా అర్చించగల్గిన మహాభాగ్యం లభించడం, నిజంగా మా అదృష్ట విశేషమే. అందులోనూ పురాణ పురుషుడు, మన ఇష్టదైవం అయిన శ్రీరామచంద్రమూర్తి పాదస్పర్శచే పావనమైన ఈ తీరంలో మీకు మున్ముందుగా పాదార్చన చేయగలగడం మా పురాకృత సుకృత ప్రాప్తంగా భావిస్తున్నాం.

అతిప్రాచీనం, పరమపావనం అయిన మన మతంయొక్క శ్రేష్ఠత్వమును, మహిమను, పాశ్చాత్య పండితవరుల మనస్సులకు నచ్చచెప్పే మీ గొప్ప ప్రయత్నాలకు చేకూరిన అసమాన విజయప్రాప్తిని

## పరమకుడి అభినందన పత్రానికి ప్రత్యుత్తరం

రామనాడు విడిచిన తర్వాత శ్రీ స్వాములవారు ఆగిన మొదటి పట్టణం పరమకుడి. అక్కడ చాలాగొప్ప ఉత్సవం జరిగింది. ఈ క్రింది స్వాగతపత్రం శ్రీవారికి అర్పించబడింది.

***శ్రీమత్ వివేకానంద స్వాములవారికి***

శ్రీవారు పాశ్చాత్య ప్రపంచంలో నాలుగు సంవత్సరాలకాలం జయప్రదంగా వేదాంత ప్రచారం సాగించి వచ్చిన సమయంలో పరమకుడి పట్టణవాసులమైన మేము శ్రీవారికి భక్తి, గౌరవ పురస్సరంగా స్వాగతం అర్పించుకొంటున్నాం.

షికాగో నగరంలో జరిగిన విశ్వమత మహాసభకు విజయం చేకూర్చి అతిప్రాచీనమైన మన కర్మభూమిలో నెలకొనివున్న నిగూఢ పవిత్ర జ్ఞాన రాసులను నానామత ప్రపంచ ప్రతినిధుల ముందు ప్రదర్శించిన తమ ఔదార్యం మాకందరికి ఆనందాన్ని, గర్వాన్ని కలిగించింది. వేదవాఙ్మయంలో నిగూఢమైవున్న పవిత్రధర్మాలను శ్రీవారు బాహాటంగా ప్రకటించి, మన హైందవమతంపై పాశ్చాత్య పండితులకున్న తిరస్కార భావాన్ని తొలగించారు. సర్వకాలాల్లోను, సమస్త చిత్తవృత్తులకు, వివిధ మేధాశక్తి సంపన్నులకు ఉపకరించే విధంగా అది విశ్వానుగుణ్యమై, విశ్వశరణ్యమై ఒప్పుతున్నదని వారికి నచ్చచెప్పారు.

శ్రీవారికి పాశ్చాత్య శిష్యవర్యులు ఇప్పుడిక్కడ మా మధ్య నిలవడమే, శ్రీవారి ధర్మబోధలు చక్కగా, సిద్ధాంత రూపంలో సుగ్రాహ్యమై, ఆచరణరూపాన ఫలప్రదమయ్యాయనడానికి ప్రబల నిదర్శనం.

## శివగంగ, మానామదుర పట్టణాలవారు సమర్పించిన స్వాగతపత్రానికి శ్రీ స్వాములవారిచ్చిన ప్రత్యుత్తరం

మానామదుర పట్టణంలో శివగంగ, మానామదుర పట్టణాల జమీందార్లు, పురజనులు శ్రీ స్వాములవారికి ఈ క్రింది స్వాగతపత్రాన్ని సమర్పించారు.

***శ్రీమత్ వివేకానంద స్వాములవారికి***

పరమపూజ్యులైన స్వామీ!

శివగంగ, మానామదుర పట్టణాల జమీందార్లు, పురజనులు అయిన మేము శ్రీవారికి పూర్ణహృదయంతో స్వాగతమర్పిస్తున్నాం. మా జన్మలోని గొప్ప ఆశనిండిన సమయాల్లోగాని, మా అత్యాశ్చర్యకరమైన కలల్లోగాని హృదయానికి అత్యంత సమీపవర్తులైన శ్రీవారు ఇలా మా ఇళ్ళకు చాలా దగ్గరగా వచ్చి దర్శనమిస్తారని మేమెన్నడూ ఊహించలేదు. మీరు శివగంగకు రాలేనని తెలిపిన మొదటి తంతివార్త మా హృదయాలను చీకట్లో ముంచేసింది. తర్వాత చేరిన తంతివార్త మాలో ఆశాబీజాలను మొలకెత్తించింది. శ్రీవారు మా పట్టణంలో దర్శనభాగ్యమివ్వడానికి అంగీకరించారని మొదట విన్నప్పుడు మా ప్రత్యాశలన్నీ ఫలించినట్లు తలచాం. గంగానది పిచ్చుక గూటిపై ప్రవహించి అనుగ్రహించినట్లైంది. మా ఆనందానికి మితిలేదు. కానీ గంగాతీర్థం తన సమ్మతిని ఉపసంహరించుకోవాలని తెలిపినప్పుడు మేమైనా ఆ తీర్థం వద్దకు

# మధురాపురంలో ఇవ్వబడిన స్వాగత పత్రానికి శ్రీ స్వాములవారిచ్చిన ప్రత్యుత్తరం

మధురాపుర హిందువులచే శ్రీ స్వాములవారికి ఈ క్రింది స్వాగత పత్రం సమర్పించబడింది.

*పరమపూజ్యులైన స్వామీ!*

ఈ మధురాపుర ప్రజలమైన మేము సాంద్రభక్తి గౌరవపురస్సరంగా, శ్రీవారిని, ఈ మా పురాతన పుణ్యక్షేత్రానికి ఆవాహనం చేస్తున్నాం. ఇంద్రియభోగ లంపటాల్లో కూల్చే సమస్త సంగములను సంపూర్ణంగా త్యాగంచేసి, కేవల పరోపకార జీవనాన్ని, పరమ కారుణ్యభావంతో పూని మానవజాతియొక్క ఆధ్యాత్మికోన్నతికై పాటుపడుతున్న శ్రీవారిలో, పవిత్రమైన హిందూ సన్యాసాదర్శాన్ని మేము ప్రత్యక్షంగా చూడగలుగుతున్నాం. హిందూమతంయొక్క యథార్థ సారాంశం కర్మకలాపాలతో కూడింది కాదనీ, దరిద్రులై సంకటాలలో చిక్కినవారందరికీ శాంతి, ఆనందాలను ప్రసాదించగలిగే వినిర్మల తత్త్వసిద్ధాంతాచరణమనీ మీ జీవిత సరళిలోనే ఋజువు చేశారు.

ప్రతి నరుని వాని పరిస్థితులకు అనుగుణంగా, వాని శక్తులకు అనుసారంగా ఉత్తమమార్గాన ప్రవేశపెట్టి ఉద్ధరించగల వేదాంత సిద్ధాంతాన్ని, మతధర్మాన్ని అమెరికావారికి బోధించారు. శ్రీవారి ఉపదేశాలు, గత మూడు సంవత్సరాలనుండి పరదేశాల్లోనే చేయబడినవైనా, ఈ దేశంలో కూడ విశేషాసక్తితో గ్రహించబడుతూ, పరదేశాలనుండి

## శ్రీస్వాములవారు కుంభకోణం వేంచేసినప్పుడు అక్కడి హిందూసంఘంవారు ఈ క్రింది స్వాగతపత్రాన్ని సమర్పించారు

పూజ్య స్వామీజీ!

అత్యంత ప్రాచీన పుణ్యక్షేత్రమైన ఈ కుంభకోణ పట్టణంలోని పురజనుల పక్షాన, మన పురాతన దేవాలయాలచేత, మహాఋషులచేత, సాధుపుంగవులచేత పవిత్రభూమియైవెలిగే, పుణ్యభూమి అయిన మన దేశానికి పాశ్చాత్య ప్రపంచంనుండి శ్రీవారు మరలివచ్చే ఈ తరుణంలో మేం భక్తి పూర్వకంగా శ్రీవారికి స్వాగత మర్పించుకోవడానికి అనుజ్ఞ కోరుతున్నాం. శ్రీవారు పూనిన మతప్రచారానికి అమెరికా, యూరప్ ఖండాలలో అద్భుత విజయం చేకూర్చినందుకూ, ప్రపంచం నలుదెసలనుండి వచ్చి షికాగో నగరంలో సమావేశమైన వివిధ మత ప్రతినిధి మహాశయులకు హిందూమతం, హిందూతత్త్వశాస్త్రం, నరునికి గల సమస్త భగవద్భావాలను, ఆధ్యాత్మిక సాధనాదర్శాలను ఉద్ధరించి వారికి సామరస్యం కలిగించేంత విశాలములు, సహేతుకములు, విశ్వశరణ్యములు అయి ఒప్పుతున్నాయని నచ్చచెప్పడానికి తగిన సమర్థతను శ్రీవారికి ప్రసాదించినందుకూ భగవంతునిపట్ల మే మత్యంత కృతజ్ఞులం.

విశ్వప్రాణుడు, విశ్వాత్మ అయిన పరమేశ్వరుని చేతులలో సత్యధర్మాలు ఎప్పుడూ సురక్షితమై ఉంటాయనే విశ్వాసం అనేక సహస్రాబ్దాలుగా మన భక్తి ప్రపత్తులలో లీనమైవుంది. శ్రీవారు క్రైస్తవ భూములలో చేసిన

## మద్రాసులో సమర్పించబడిన స్వాగతపత్రానికి, శ్రీస్వాములవారిచ్చిన ప్రత్యుత్తరం

శ్రీశ్రీశ్రీ వివేకానందస్వాములవారు మద్రాసు (చెన్నై) చేరినప్పుడు శ్రీవారికొక స్వాగతపత్రం మద్రాసు సన్మానసంఘంవారు సమర్పించారు. అది ఇలా ఉంది.

*పూజనీయులైన ఓ స్వామీ!*

శ్రీవారు పాశ్చాత్య ప్రపంచంలో మతప్రచారం సాగించి, తిరిగి వచ్చే ఈ సమయాన మద్రాస్‌లోని మన హిందూమతస్థుల తరపున తమకు మేము హృదయపూర్వక స్వాగతాన్ని సమర్పిస్తున్నాం. ఈ స్వాగతపత్రంలో శ్రీవారి సమక్షానికి మేము రావడంలో మా ఉద్దేశం కేవలం ఔపచారిక కార్యకలాపాన్ని జరపడానికి మాత్రమే కాదు. భారతదేశంయొక్క అతిఉత్కృష్టమతాదర్శాలను ప్రచారం చేయడంద్వారా, శ్రీవారు చేసిన లోకోపకారాన్ని గురించి మా హృదయాలలో నిండివున్న భక్తిని సమర్పించడానికీ, మా కృతజ్ఞతను తెలియజేయడానికీ వచ్చాం.

అఖిల మతమహాసభ షికాగో నగరంలో ఏర్పాటైన సమయంలో పూజనీయమైన మన ప్రాచీనమతాన్ని అమెరికా జాతివారికీ, వారి ద్వారా విశాల పాశ్చాత్య ప్రపంచానికంతటికీ అర్థమార్గాన ప్రకటనం చేసే నిమిత్తం ఎవరు ప్రాతినిధ్యం వహిస్తారా! అని మన దేశీయులలో కొందరికి సహజంగా ఆందోళన కలిగింది. అదృష్టవశాత్తు మేము మిమ్మల్ని కలుసుకోవడం అవసరం వచ్చినపుడు ధర్మసంస్థాపనలో సాయపడవలసిన

**End of Preview.**

**Rest of the book can be read @**

http://kinige.com/book/Sandesa+Tarangini

* * *